# జీవవాక్యము

## Word of Life

**పాఠ్యభాగము:** 1 యోహాను 1:1-4.

## ఉపోద్ఘాతము:

*దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము; ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను. 1 కొరింథీ. 2:7*

*మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి. 1 యోహాను 3:1*

*ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. యోహాను 1:1-5*

*దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజిం చెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. ఆది. 1:27*

*దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆతోట మధ్యను జీవ వృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను. ఆది. 2:7-9*

భూమిపై మన సొంత జీవితములను గూర్చిన సత్యమునకు సంబంధించిపైన చెప్పబడిన వాటి దగ్గరనుండి మన బైబిల్ పఠనము ప్రారంభించవలసిన అవసర మున్నది. ఈ లోకము సృజింపబడకముందు దేవుని మనస్సులోనుండి మన పఠనము ప్రారంభింపబడవలెను. ఆత్మీయ నిత్యత్వపు పరిపాలనలో దేవునిరాజ్యము ఉన్నది. యేసుక్రీస్తు మానవాళి కొరకు బయలుపరచిన జీవములాంటి జీవమును, దేవుడు కలిగియున్నాడు (కొలొస్స. 2:9; హెబ్రీ. 1:1-4). మానవాళి కొరకైన దేవుని సంపూర్ణ ప్రణాళిక, జీవుల కొరకైన సత్యకృపలు, సృష్టిలో తన మొదటి కదలికకు ముందు వాక్యమునందు ఆయనతో ఉండెను (యోహాను 1:1, 17, 18; తీతు. 1:1-3). "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను." సర్వశక్తిమంతుడైన దేవుడు మాట్లాడెను, ఏదెను తోట యొక్క కథ చారిత్రక సంఘటన మరియు కాలములో భౌగోళిక వాస్తవము అయినది. (ఆది. 1:1; 2:8-18). చారిత్రక మరియు భౌగోళిక తరుణములో, తన నిత్య రాజ్యములో పిల్లలను జమచేయు దేవుని ప్రణాళికలో సంఘటనలు సంభ వించినవి. దేవుడు తమతో చేసిన నిబంధనను ఆదాము హవ్వలు మీరియున్నారు.

తత్ఫలితముగా, దేవుడు ప్రథమముగా మనలో సృజింపని సత్యములను ఎరుగు టకు మానవజాతి సామర్థ్యము పొందినది. "మంచి చెడ్డలు ఎరుగునట్లు ఆదాము మనలో ఒకనివంటి వాడాయెను" ఆది. 3:22. ప్రతి వ్యక్తికి మంచి ఏదో చెడు ఏదో తెలుసునని దీని అర్థముకాదు. మనమందరము మంచి చెడ్డలు ఎరుగు సామర్థ్యము కలిగియున్నామని దాని అర్థము. దైవమునకు ఇంతకుమందే మంచి చెడ్డలు తెలుసు; కాబట్టి యేసుక్రీస్తు తన యౌవనము నుండి వాటిని ఎరిగియున్నాడు (లూకా 2:49). ఆయన మంచిని మాత్రమే ఎన్నుకొనెను (2 కొరింథీ. 5:21). ఆయన ఎరిగిన దానికి ఆయన విధేయుడవ్వాలని ఆయన మానవ జన్మ సవాలు చేసినది (హెబ్రీ. 5:9).

క్రైస్తవులము ఎరుగగల సామర్థ్యము కలిగియున్నాము. అయితే మనము "చెడ్డ దాని నసహ్యించుకొని మంచిదానిని హత్తుకొని యుండుట"రోమా 12:9 నేర్చుకొనవలసిన అవసరం ఉన్నది. " మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండుటకు" రోమా 16:19 మనము కష్టపడుచున్నాము. "ఆదాము శరీరము" నందలి మన జీవము మరియు మనము జన్మించిన సంస్కృతి, జీవాత్మగా మనము జీవమును గూర్చి నేర్చుకొను తరగతి గది. మనము నేర్చుకొను కాలము, మన ఆత్మలు మన శరీరములను విడచి దేవుని యొద్దకు తిరిగి వెళ్లు గంట వరకు ముగియదు (ప్రసంగి 12:7). మంచి చెడులను గూర్చి వాస్తవ జ్ఞానము కొరకు దేవుని వాక్యములో దఖలు చేయబడిన ఆధారము మనము కలిగియున్నాము; కాబట్టి, మనము ఎన్నుకొను వాటికి మనము బాధ్యత వహింపచవలెను (యోహాను 12:48; రోమా 12:21). జీవనియమము ప్రకారము ఏది మంచో ఏది చెడో వివేచించుటను గూర్చినది పరిపక్వత చెందిన ఆత్మీయ విద్య (హెబ్రీ 5:14; 8:10).

దేవుని కుమారులు కుమార్తెలుగా మనము గుర్తింపబడు వ్యక్తిత్వములతో మన "ఆత్మలు" ఎలా అభివృద్ధి చెందవలెను అనునది మనము నేర్చుకొనవలసిన పాఠము, (1 కొరింథీ. 4:16-18; 6:18). జీవాత్మగా ఇది మన సాధ్యత అగుపరచుట వలన, అది మన విశ్వాసగురి కావలెను (1 పేతురు 1:7-9). మరో విధముగా, అది దేవుని దగ్గర నుండి వచ్చిన మన ఆత్మలు మట్టి నిర్మితమైన శరీరములలో విజయవంతముగా జీవించుటను గూర్చినది. మనము దేవుడిచ్చిన అవసరతలతో రెండు ప్రత్యేక భాగము లుగా దేవునిచేత సృజింపబడిన జీవాత్మలము. ఈ సహజ అవసరతలు, జీవితకాల సంతృప్తి కొరకు మనలను పరిసరములలోనికి నెడుతున్నాయి. విరిగిన

దానిని అతికిం చుట కొరకు, మనలను మనము పరీక్షించుకొను సామర్థ్యము కూడా మనము కలిగియున్నాము (2 కొరింథీ. 13:5). క్రైస్తవులు మన మనస్సు, మనస్సాక్షి ఒక దానిపై ఒకటి పని చేయుటద్వారా మన ప్రవర్తనపై న్యాయసభ మాదిరి సభను నిర్వహిస్తాము (రోమా 2:15).

మనము మంచి చెడు అని నమ్మేవాటిని గూర్చి మన జ్ఞాపకములో రెండు పెద్ద జాబితాలను కలిగి ఉంటాము. మనము మంచి అని నమ్మేదానిని మనము ఎన్నుకొనక పోయినట్లయితే, మన మనస్సాక్షిలో అపరాధమును అనుభవిస్తాము. అపరాధము మన దివ్యమైన వర్చస్సును మననుండి దొంగిలిస్తుంది. మన నిర్దోషపు వర్చస్సు, ప్రజల పట్ల మరియు దేవుని పట్ల మనము బాహ్యముగా కనబడుటను ప్రభావితం చేస్తుంది. మనమెలా కనిపిస్తున్నాము అనేది మన ప్రవర్తన యొక్క నైతిక స్థాయిని నిర్ణయిస్తుంది.

దేవుడు మనలో సృజించిన అవసరతల కొరకు తృప్తిని పొందుటకు మానవజాతి మంచి మార్గమును వెదకుట నేర్చుకొంటారు. అందుకొరకు మనము ఆయన సహాయ మును కలిగి యుండవలెను (రోమా 1:18). మానవులు ఆహారము, లైంగికత, సాంఘీక అంగీకారము, సాధన మరియు మహిమ కొరకు తృప్తిని వెంటాడుటకు, ఏదెను తోట యొక్క భౌతిక, మానసిక పరిసరము సంపూర్ణమైన స్థలము; అయినప్పటికీ, ఆదాము హవ్వలు నిబంధన మీరుటవలన, దేవుడు తన సృష్టిని నాశనమునకు గురిచేసినాడు (రోమా 8:18-21). మన సహజ అవసరతలకు సంతృప్తిని పొందుట కొరకు మానవులు మంచి మార్గమును ఎన్నుకొనుట నేర్చుకొనుట కొరకు దేవుడు ప్రకటించి ఉపయో గించిన సూత్రము, మన శ్రమలలో బాధను అనుభవించుట (ఆది. 3:16-19; 2 కొరింథీ. 1:7; హెబ్రీ. 12:4-13; 1 పేతురు 2:21; 4:1).

చరిత్ర ప్రకారము మరియు మనము ప్రతిదినము ప్రసార మాధ్యమాల ద్వారా వింటున్న వాటిని బట్టి , పెద్దవారైన అనేకులు కయీను మార్గమును అనుసరిస్తున్నారు. దేవుని దయ సంపాదిం చుటలో మరియు దేవునితో సాంఘీక అంగీకారము సాధించుట లోను తప్పిపోయినందున కయీ నుకు కోపము వచ్చినది (ఆది. 4:3-7; 1 యోహాను 3:12). కోపము నరహత్యకు సాధారణ కారణము (మత్తయి 5:21, 22). ప్రజల సహజ అవసరతలకు సంబంధించి వారేమి నిరీక్షిస్తారో దానిని ఉత్పత్తి చేయుటలో మానవ జ్ఞానము ఎప్పుడూ తప్పిపోతుంది. తత్ఫలితముగా, ఇతరుల కోపమునుబట్టి అనేకులు హెబేలు యొక్క దుస్థితిని అనుభవిస్తున్నారు. గృహాలలో విభేదములవలన, సమాజములలో పోరాటాల వలన, మరియు దేశముల మధ్య యుద్ధములవలన అమాయకప్రజలు ఇబ్బంది పడుచున్నారు. భద్రత అను సహజ అవసరత కొరకు సంతృప్తిని పొందుటలో తప్పిపోవు ఫలితమే కోపము. హృదయములోని కోపము, పోరాటములు, హత్యలు మరియు యుద్ధములకు నడిపించు ప్రవర్తనను పుట్టిస్తుంది.

ఈ పాఠము కొరకు ఇంత దీర్ఘమైన ఎంతో ప్రయోజనకరమైన ఉపోద్ఘాతమునకు కారణ ములున్నవి. జీవరాసులను దేవుడు ఎందుకు, ఎలా సృజించినాడు అనే అవ గాహన లేకుండ "జీవ వాక్యమును" గూర్చిన పఠనములోనికి మనము ప్రవేశించలేము. రోమా 8:28-30 మరియు హెబ్రీ 2:9-16 చదువుట ద్వారా దేవుడు నిన్నెందుకు సృజించెను? అను ప్రశ్నకు జవాబును అర్థము చేసికొనవచ్చును. మనలో అనేకులము ఎరిగినట్లుగా, దేవుడు మనలను ఎలా సృజించెను అను ప్రశ్న కొంచెము క్లిష్టమైనది. దేవుని కుమారుడైన యేసు "జీవాధిపతి" (అపొ. కార్య. 3:15). ప్రభువు దూత చెరసాలలో అపోస్తులులతో సహకరించి, జైలు బద్దలు చేసి "ఈ జీవమును గూర్చిన మాటలన్నియు ప్రజలతో చెప్పుడని" అపొ. కార్య. 5:20వారిని పంపెను. సంపూర్ణ సందేశమును బోధించుటకు వారు పరిశుద్ధాత్మ సహాయము కలిగియున్నారు. పరిశుద్ధపరచబడుట అను ప్రతి క్రైస్తవుని యొక్క ఆత్మీయ ఎదుగుదల పాత్రను పరిశుద్ధాత్ముడు అను గ్రహించియున్నాడు (రోమా 8:5-16; గలతీ. 5:16-18; 2 థెస్స. 2:13; 1 పేతురు 1:2).

ఇది సాధారణ పాఠము కాదు మరియు సరళమైన పద్ధతిలో దీనిని బోధించడం సాధ్యము కాదు. యోహాను ఆత్మీయ దృశ్యములైన చీకటి వెలుగులను గూర్చి మరియు దేవుని ప్రజలలో అభ్యాసము జరుగునని ఎదురుచూచుట, కేవలము కొన్ని లేఖనము లను ఉదాహరించి చెప్పుట వలన జరుగదు. అధ్యాపకుల యొక్క బాధ్యత, మన దైనందిన జీవితములలో మనమెక్కడ జీవిస్తున్నామో ఆ స్థాయికి లేఖనములను "క్రిందికి తెచ్చుట." అధ్యాపకునకు తర్జుమా చేయబడిన గ్రీకు మాట didaskalos. దీని అక్షరార్థము "క్రిందికి తెచ్చుట." యోహాను యొక్క మధురమైన ఆత్మీయ మాటలను మనము చదివి, "మట్టి పాత్రలలో"- ఈ లోక జీవితములలో అవి ఎలా అన్వయించబడినవో అర్థము చేసికొనుటకు చూడవలెను (2 కొరింథీ. 4:7).

"జీవవృక్షము" నుండి మనిషి తరిమివేయబడిన కాలము నుండి జీవాత్మ యొక్క జీవితమును గూర్చి మానవజాతిని వెలిగించుటకు దేవుని కుమారుడు పంపబడక మునుపు 2000 సంగ॥ల వరకు బైబిల్ చరిత్ర దాదాపు శూన్యముగా ఉన్నది (ఆది. 12:1-3). కొద్దిమంది మాత్రము దేవునితో సంబంధము కలిగి ఉన్నారు; అందువలన, వారు ఎలా, ఎందుకు సృజింపబడిరను దానిని గూర్చి వారికి ఆజ్ఞలు ఇవ్వబడినవి (ఆది. 26:5; హెబ్రీ. 11:2-38). ఈ మానవకోటి యొక్క శేషము శ్రమల యొక్క క్రమ శిక్షణ ద్వారా మంచిని నేర్చుకొనియున్నారు (రోమా 11:5; హెబ్రీ. 11:38-40; 1 పేతురు 1:6, 7). కయీను, హేబెలులు వారి సహజ అవసరతల కొరకు తృప్తిని పొందుటకు, వారి అభ్యాసము కొరకు రెండు వేర్వేరు పద్ధతులను ఎన్నుకొనియున్నారు (1 యోహాను 3:11-15)

నోవహు తెరపైకి వచ్చు సమయమునకు ఎనిమిది మంది తప్ప ప్రజలందరు మంచి మార్గమును ఎన్నుకొని సంతోషముగా జీవించు వివేచన కొరకు దేవుని జ్ఞానము నుండి మానవ జ్ఞానము వైపునకు తిరిగిపోయియున్నారు. (ఆది. 6:1-3, 11-13). తన ప్రజలపై దుష్ట ప్రభావమును కనుపరచు ప్రజలనందరిని దేవుడు జలప్రళయము ద్వారా తొలగించివేసినాడు (1 పేతురు 3:19-21). అయినప్పటికీ, తరువాత వచ్చిన తరములన్నింటి ద్వారా దేవుని సత్యము అడ్డగింపబడినది. తత్ఫలితముగా, దేవుడు వారికిచ్చిన అవసరతలకు సంతృప్తిపొందుటకు తప్ప మార్గమును వారు అభ్యసించవలసి వచ్చినది. ఆ పద్ధతి వారికి పనిచేయలేదు మరియు నేడు కూడా పనిచేయుటలేదు (రోమా 1:18-32).

చివరిగా దేవుడు, విశ్వాసముగల అబ్రాహాము సంతానము ద్వారా, సృష్టిలో భూమిపై తన ఉద్దేశము కొరకు చివరి ప్రయత్నం చేయడం ప్రారంభించినాడు (ఆది. 12:1-5). దుష్ట స్వభావము గలవారి నుండి మంచి స్వభావము గలవారిని ఆయన వేరు చేసియున్నాడు. తరువాత తరములలో అబ్రాహాము సంతానములోని అనేకమంది లోక జన సంస్కృతిలో కలసిపోయినారు. వారు తమ సృష్టికర్తనుండి తొలగిపోయినప్పటి కిని, ఇంకను వారు తమ సహజ అవసరతల తృప్తిని కనుగొను వెదకులాటలో వారికి సహాయపడునట్లు లోక దేవతలవైపు చూస్తున్నారు(ఆది. 31:30-32; నిర్గమ. 32:1; యాకోబు 4:1-4). శ్రేష్టమైన జీవుల గూర్చి కల్పనాకథలు చెప్పు తెలివిగల ప్రజల మాటలు వినుటకు జనులు ఇష్టము కలిగియున్నారు. అధిక వాంఛగల కొందరు, తరచూ బద్ధకస్తులైయుండి తమ చేతులతో పనిచేయనిష్టపడక, "ఇచ్చకపు మాటలు" ప్రయోగిస్తూ ప్రజలను, చివరకు దేశములను కూడా లోబరచుకొంటారు. ప్రస్తుతము అనేక మతగుంపుల ప్రజలు అలాంటి వారి ప్రభావం క్రింద ఉన్నారు. కొన్ని ఈశాన్య దేశములలో సన్యాసులలాంటి మతనాయకులు ప్రజలను ఏలుతున్నారు. ఈశాన్య ప్రపంచ తత్వవేత్తలు ఉన్నత స్థలములలో విగ్రహాలను నిర్మించి, తరచుగా ప్రజలడుగు, జీవమనగా నేమి? నేను ఇక్కడ ఎందుకున్నాను? దీని అంతటికి అర్థమేమిటి? ఇలాంటి ప్రశ్నలకు జవాబులుగా ఏవో కథలు చెబుతుంటారు. సహజ అవసరతల తృప్తిని పొందు నడిపింపు కొరకు ఇశ్రాయేలీయులు కూడా విగ్రహములవైపు తిరిగియున్నారు. దేవుడు ఇటీవల వారిని ఐగుప్తు బానిసత్వమునుండి తీసికొనివచ్చినప్పటికి, వారు విగ్రహములవైపునకు తిరిగియున్నారు (నిర్గమ. 32:1-5). వారు కామాతురతగలవారై నారు (1 రాజులు 11:1-3).

సోక్రటీసు, ప్లేటో, అరిస్టాటిలు కాలమునుండి పాశ్చాత్య సమాజములు గ్రీకు తత్వవేత్తల జ్ఞానముద్వారా ప్రభావితులైనారు. జీవితమంటే ఏమిటను దానిని గూర్చి ఈ మనుష్యుల తత్వ జ్ఞానమును బట్టి వారు తత్వ విచారము చేసియున్నారు, అయితే వారు జీవమైయున్న "దేవుని ఎరుగుట"లో తప్పిపోయియున్నారు (1 కొరింథీ. 1:21; 3:18-20). తత్వజ్ఞానులందరు ఏదో ఒక విధముగా,"ఏది మంచి, ఏది చెడు"అను సరైన అంశమునకు వచ్చియున్నారు. వారు, మనుష్యలందరివలె, "హవ్వ సర్పము కుయుక్తిచే మోసపరచబడినందువలన" మంచి చెడులను ఎరుగు సామర్ధ్యము పొందియున్నారు మరియు భార్య మాట వినుట ఆదాము యొక్క తప్పయినది (2 కొరింథీ. 11:3; ఆది. 3:17) తత్వజ్ఞానులు, వారి సొంత జ్ఞానము ద్వారా ప్రజలకు ఏది మంచిదో దానిని బోధిస్తూ వారి పక్షమున చేరుచున్నారు.

సోక్రటీసు (469-399 బి.సి): సత్యము గొప్ప విలువ కలిగినదని నమ్మియున్నాడు. తార్కిక పద్ధతిలో సమావేశములలో మానవ హేతువు, తర్కమును చర్చించుట ద్వారా సత్యమును కనుగొనవచ్చునని అతడు తలంచినాడు. సోక్రటీసు శిష్యుడైన ప్లేటో, తత్వవేత్తలకు తాత్పర్య వాదమును సమకూర్చినాడు. వాస్తవమును గూర్చిన ప్రత్యేక అభిప్రాయములు సత్యమని అతడు నమ్మినాడు. దీనిని గూర్చి చెప్పవలెనంటే, అతని ప్రకారం, వాస్తవమును గూర్చిన సత్యము అనగా , ప్రజలు తమ జ్ఞానేంద్రియములతో తెలిసికొనదగిన భౌతిక ప్రపంచము కాదనిద్రవ్య పదార్థము యొక్క వాస్తవసత్యమును గూర్చి మనము తెలిసికొనదగిన వస్తువు వెనుక ఉన్న వాస్తవ సత్యము అది నిజ పదా ర్థము కాదని అతడు తత్వ విచారణ చేసియున్నాడు. ప్లేటో తత్వములో "మంచి అభిప్రాయము"లో జీవితము యొక్క అర్థమును అవగాహన చేసికొనవచ్చును. ఈ సిద్ధాంతములో మంచి,"మంచి"అని పిలువబడు దాని రూపమును (అభిప్రాయ మును) పొందినది. "మంచి"నుండి సర్వము మంచి మరియు వస్తువులు విలువ కలిగినవని ప్రతిపాదింపబడినది.

అయితే, ప్లేటో విద్యార్థియైన అరిస్టాటిలు, తత్వ విచారణ చేయుటకై తత్వ జ్ఞానము పని చేయదని చెప్పి తన గురువును వ్యతిరేకించినాడు. సత్యము అర్థము చేసికొనబడినచోట తత్వజ్ఞానము అంతమవుతుంది. ఒక వ్యక్తి మంచిని అభ్యసించుట ద్వారా మంచి వాడైనప్పుడు" శ్రేష్టమైన మంచి" బయలుపడుతుందని అరిస్టాటిలుఅను కొన్నాడు. ఇది బహుశా సంతోషమునకు నడిపిస్తుంది. సైరేను వాడైన అరిస్టిప్పస్ ద్వారా సైరేనియ వాదము వికసించినది. వారికి సంతోషమే సర్వోత్కృష్టమైన మంచి. వారు చెప్పుకొనేది: "తత్క్షణమైన సంతృప్తి ప్రజలకు సంతోషమునిస్తుంది."

"అరేయొపగు సభలో" "సత్యమేమిటి"అను దానిని గూర్చి అపోస్తలుడైన పౌలు ఎపికూరీయులు, స్తోయికులతో చర్చించినాడు (అపొ. కార్య. 17:18) సర్వోత్కృష్టమైన సంతోషము పొందుట ద్వారా భయము, బాధనుండి కలుగు స్వేచ్ఛతో ఎపికూరీయులు సంబంధము కలిగియున్నారు. విశ్వము యొక్క దైవ క్రమముతో ఐక్యముగా జీవించుట, హేతువును ఉపయోగించి మంచిగా ఉండటమే, జీవించుటకు సరైన పద్ధతని స్తోయి కులు అనుకొనియున్నారు, ఈ మార్గము బహుశా ఆశానిగ్రహమును వికసింపజేసు కొనుట మరియు సమాధానమైన మనస్సు కలిగి ఉండుట; కాబట్టి సంతోషము. ఈ తత్వములు ఒకదానితో ఒకటి ఎలా అల్లబడినవో మరియు గ్రీకు, రోమా యొక్క సర్వదేవతాగణమును ఎలా పోషిస్తున్నాయో గమనించవలసియున్నది. ఈశాన్యము మరియు పాశ్చాత్య తత్వములు రెండింటిలో వ్యాప్తి చెందిన ఒక ఉద్దేశము, భౌతిక విషయములు చెడ్డవి,

అభౌతిక లేక ఆత్మీయ విషయములు మంచివి. దీని నుండే డొసిట్ వాదము వచ్చినది. యోహాను పత్రికలో మనము పరిచయము చేసినది, క్రీస్తు విరోధి యొక్క ఈ బోధనే ( 1 యోహాను 2:18; 4:2, 3)

బైబిల్‌లోని దేవుని కథనందలి చారిత్రక యవనికపై దేవుని కుమారుడు కనిపించక ముందు కన్ఫూషియన్ మతము, జొరాస్టర్ మతము, హిందూ మతము, భౌద్ధ మతము మరియు ఇలాంటి అనేక డజన్ల మతాలు పుట్టించిన ఇతర ప్రముఖ వేదాంతాలు, కథల గురించి మనము అనేకానేక విషయాలు చూడవచ్చును. పైన చెప్పిన "మానవ జ్ఞానము కల్పిత వేదాంతముల ద్వారా ఒకే నూలుపోగులో చుట్టబడుతున్న విషయం మానవజాతి యొక్క " చైతన్య సామర్ధ్యములను" గూర్చినది. ఆదాము హవ్వలు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములు తినినప్పుడు పొందిన ఈ సామర్ధ్యమునే మన మానసిక శక్తులలో ఒక భాగముగా మనము పొందియున్నాము.

సమస్య కేవలము దీనిని కలిగియుండటం మాత్రమే కాదు, క్రుంగదీసే సమస్య ఏమిటంటే, మన మనస్సాక్షిలో అపరాధభావం కలిగి ఉండడము. మనము చేయ వలసిన మంచిని చేయనప్పుడు ఇది మనకు సంభవిస్తుంది. లోక రాజ్యమునందు పరిపక్వత చెందిన ప్రజలందరు భూమిమీద ఉండగా మంచి చెడ్డలను (మేలు కీడులను) గూర్చి యేసు ప్రభువు యెరిగినంతగా ఎరుగకపోవడం వలన అపరాధ భావముతో సమస్య కలిగియున్నారు. వారు మంచిదని నమ్మినదానిని ప్రజలు ఎన్ను కొనరు; కాబట్టి వారి అపరాధమును గూర్చి వారేదో ఒకటి చేయవలసిన అవసరం ఉన్నది. కొంతమందికి ప్రియమైన యుక్తి ఏమిటంటే ఇతరులను నిందించడం. వేదాంత పండితులు ఇతర పద్ధతులను ప్రయత్నిస్తారు. వేదాంత పండితులు నిజంగా ప్రయత్నించే దేమంటే, వారు "ఇష్టం వచ్చినట్లు" జీవిస్తు మనస్సాక్షిలో దోషారోపణ (అపరాధభావము) లేకుండ ఎలా జీవించ వచ్చునో తెలిసికొనునట్లు ప్రయత్నాలు చేస్తారు. లోకములోని పరిపక్వత చెందిన ప్రజలందరు వ్యవహరించవలసిన ఒక విషయమును గూర్చి యాకోబు ఇలా చెప్పినాడు ,"మేలైనది చేయ నెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" యాకోబు 4:17. అయితే లోకములో ఉన్న గొప్ప వేదాంత పండితులంతా పాపము యొక్క వాస్తవికతను అంగీకరించరు; అయినప్పటికీ, వారు అపరాధ భావమును గూర్చి ఏదో ఒకటి చేయవలసిన వారైయున్నారు.

ప్రజలు వారి మనస్సాక్షులలో దోషారోపణతో సంతోషముగా జీవించలేరు. ఎందుకంటె, అది మన సహజఅవసరత అయిన మహిమను దొంగిలిస్తుంది. మంచి చెడులను గూర్చి క్రైస్తవులమైన మనము నేర్చుకొంటు ఉండగా, దోషారోపణ లేకుండ మనమెలా జీవించవచ్చునో తరువాత పాఠములో చర్చించుదము. ఈ పాఠములో, "ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్య జీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు దానిని మీకు తెలియపరచుచున్నాము" 1 యోహాను 1:2 అని యోహాను చెప్పినప్పుడు అతని ఉద్దేశమేమైయున్నదో దానిని మనము అలోచన చేయుదము. క్రొత్త నిబంధనలో దేవుడు మానవాళికి అనుగ్రహించిన (హెబ్రీ. 10:16) జీవనియమమును మనము అర్థము చేసికొనవలెను. యేసు యూదుల వైఖరికి ఆశ్చర్యపోయి, తత్వవేత్తల మానవ జ్ఞానమును, నిష్కపటమైన క్రింది వాక్యము ద్వారా సవాలు చేసియున్నాడు.

*"మరల యేసు-నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండునని వారితో చెప్పెను"* *యోహాను 8:12*

## పాఠము

*మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా- దేవుడు వెలుగై యున్నాడు; ఆయన యందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతో కూడా సహ వాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడచినయెడల మనమబద్ధమాడుచు సత్య మును జరిగింపకుందుము.*

*1 యోహాను 1:5-6*

*ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతి వాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగు నొద్దకు వచ్చును.*

*యోహాను 3:19-21*

క్రొత్తనిబంధనలోని జీవనియమములను అర్థము చేసికొనుటకు సహాయపడు నట్లు వెలుగు, చీకటి అను పదములను మనము భాషలోనికి మార్చవలసిన అవసరం ఉన్నది. పైన చెప్పిన లేఖ నములోని వాక్యభాగమును, యోహాను 1:1-14 నుండి కొంత సహాయముతో క్రింది విధముగా చదువవచ్చును.

దేవుని శీలము మరియు వ్యక్తిత్వములోనికి మన ఆత్మలు వికసించునట్లు ఎలా రూపించ బడినవో అను దానిని గూర్చి మానవజాతిని వెలిగించుటకు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు లోకములోనికి వచ్చియున్నాడు. మనము తన కుటుంబముగా దేవునితో సహవాసము కలిగియుండ వలెనని (తండ్రి/పిల్లలు) మనలను సృజించినాడు (1 యోహాను 3:1). ప్రతి వ్యక్తిలోను ఆయన మహిమకు సంబంధించిన సహజ అవసర తను సృష్టించినాడు. ఈ బలమైన సహజ అవసరతను తృప్తిపరచుటకు, ఆయన కుటుంబములో కుమారులుగా క్రైస్తవుల పాత్ర దేవునిచేత ముందుగా నిర్ణయింపబడినది (1 కొరింథీ. 2:7). మంచిచెడులను ఎరుగు సామర్ధ్యమును దేవుడు మనలో పుట్టించలేదు కాని మనము దానినిప్పుడు కలిగియున్నాము; అయినప్పటికి, అన్ని పరి స్థితులలో వ్యత్యాసమును వివేచించటం మన మింకను నేర్చుకొనలేదు. అయినను మంచి చెడులను యేసు

బయలుపరచినప్పుడు అధిక సంఖ్యాకులైన ప్రజలు లోక మును ప్రేమించుట కొనసాగించినారు (1 యోహాను 2:15-17). వారి సహజ అవసర తలను తృప్తిపరచుకొనుటకు వారింతకుముందే చెడు మార్గములను ఎన్నుకొనుట వలన ఇది సంభవించినది; కాబట్టి వారు వారి దురాశలకు బానిసలు (2 పేతురు2:19).

యేసు దేవుని రాజ్యమును గూర్చి బోధించగా వినినప్పుడు వారు ధర్మశాస్త్రము లేనివారుగా ఉన్నారు (లూకా 4:18, 19, 43; 7:22, 23; 8:11-15; 18:29). ఆయన దేవుని రాజ్యమును గూర్చి బోధించిన సమయములోనే, తానే ఆ రాజ్యపు జీవ నియ మముగా తన్ను గూర్చి తాను ప్రకటించు కొనియున్నాడు (యోహాను 1:4, 5; 11:25). రాజ్యమును అంగీకరించినవారు ఆ రాజ్యపు జీవమును వారిలోనే కలిగియున్నారు మరియు ఇది దేవుని కుమారునియొక్క జీవము (లూకా 17:20, 21). దేవుని రాజ్యము నకు సంబంధించిన వారి జీవితములలో ఆ జీవము యొక్క నాణ్యతను మన మర్థము చేసికొననట్లయితే, దేవుని రాజ్యము మనకు అవగతంకాదు. యేసు యిలా చెప్పారు.

> *కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో- మీరు నా వాక్యమందు నిలచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు .* *యోహాను 8:31*
>
> *ఆజ్ఞాతిక్రమమే పాపము* *1 యోహాను 3:4*
>
> మరియు యేసు ఇలా చెప్పినాడు:
>
> *అందుకు యేసు-పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. దాసుడెల్లప్పుడును ఇంటిలో నివాసముచేయడు. కుమారు డెల్లప్పుడును నివాసము చేయును. కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు.* *యోహాను 8:34-36*

ఇప్పుడు మనము యోహాను 3:19-21 యొక్క అర్థము చొప్పన ముందుకు సాగుదము. జీవమును గూర్చిన సత్యము కొరకు వెదకుచున్న యూదులు, వారి ధర్మ విరుద్ధమైన జీవితముల నుండి మరెక్కువ స్వేచ్ఛను పొందుటకు యేసు శిష్యులు (నేర్చుకొనువారు) అయ్యారు. ఆజ్ఞాతిక్రమము (ధర్మవిరుద్ధత) అనునది జీవము యొక్క వివరణకాదుగాని; అది పాపము (1 యోహాను 3:4) స్వనీతి పరులైన యూదులు తమకు తాము మరియు ఇతరులకు మంచివారుగా ప్రదర్శించు కొనగోరియున్నారు. వారి స్థితి వారికి తెలుసు అయితే వారు మానవమెప్పును కోరియున్నారు (యోహాను 5:44).

ఇప్పుడు ఈ పాఠము యొక్క శీర్షికను గూర్చిన ముఖ్యవిషయమును వివరించుదము. దాసుడు, స్వతంత్రుడు అనుటచేత యేసు యొక్క భావమేమైయుండును? బహుశా మనము యోహాను 3:3-8లో యేసు నీకొదేమునకు బోధించిన పాఠమునకు వెనుకకు తిరుగవచ్చును. క్రైస్తవులమైన మనము మన నూతనజన్మ సమయములో "మరణములోనుండి జీవములోనికి దాటియున్నప్పుడు" 1 యోహాను 3:14 మనము స్వతంత్రులముగా చేయబడ్డాము. అదే సమయములో దేవుని కుమారులు, కుమార్తెలు అనుహోదాతో దేవునికుమారుని రాజ్యములోనికి మార్చబడియున్నాము మరియు అబ్రాహామునకు సంతానమైయున్నాము (గలతీ. 3:26-29; 2 కొరింథీ. 6:18; కొలొస్స. 1:12, 13). క్రైస్తవులు స్వతంత్రులుగా ఎలా నిలిచియున్నారు? అను ప్రశ్న వెంబడిస్తుంది. ఈ వరుసక్రమములో, తరువాత పాఠము యొక్క శీర్షికనందు ఈ ప్రశ్నకు జవాబు యివ్వబడినది. " విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట." ఈ రెండు దీవెనలు క్రీస్తు అనబడిన నజరేయుడైన యేసు యొక్క సిలువపై ఆధారపడిన కృపా బోధలు.

అయినప్పటికి, యోహాను 8:31-36 నందు యేసు కృపను గూర్చి మాట్లాడుట లేదు. ఆయన అంశము ఆయనకు శిష్యులగుటను గూర్చికాదుగాని అది ఆయన శిష్యులుగా ఉండుటను గూర్చినది. ఈ పాఠమునందు ఆయన యొక్క అంశము, మానవజాతి వికసించునట్లు ఎలా సృజింపబడియున్నారను సత్యమును గూర్చినది. జీవమును గూర్చిన సత్యమును వారు నమ్మి, పరీక్షింపబడునంత విశ్వాసము దాని యందు కలిగియున్నయెడల "క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమ ము"ను గూర్చిన అజ్ఞానమునుండి అది ఒక వ్యక్తిని స్వతంత్రుని చేస్తుంది. (యోహాను 7:16; రోమా 8:2) వరి ధాన్యము పండించవలెనని నిర్ణయించుకొనియెడల ఒక రైతు, ప్రకృతి చట్టమును గూర్చి అజ్ఞానముగా ఉన్నట్లయితే, అతడు తన అజ్ఞానమునకు దాసుడు అవుతాడు. అతడు, ఆమె యొక్క స్వంత ఆత్మకు సంబంధించి, యేసుయొక్క జీవముద్వారా వెలిగింపబడని వ్యక్తి, అతడు, ఆమె సృజింపబడుట కొరకైన దేవుని ఉద్దేశములోనికి వృద్ధిచెందు స్వేచ్ఛను కలిగి ఉండరు. పాపులందరూ ఆజ్ఞాతిక్రమమైన వారి పాపమునకు దాసులు (2 పేతురు 2:19).

క్రైస్తవుని ఆత్మ ఎలా అభివృద్ధి చెందుతుందో జీవ నియమము వివరిస్తుంది.యేసే ఆ జీవ నియమము (1 యోహాను 5:11, 12). ఆయన ఈ భూమిమీద ఉండగా ఆయన చెప్పిన ప్రతిమాట, ఆయన వేసిన ప్రతిఅడుగు జీవనియమము యొక్క బయల్పాటు. మానవుల మధ్య, మానవులతో యేసు నడచినట్లుగా (జీవితం జీవించు నట్లుగా) నడవడం, మన హృదయములు, మనస్సులపై యేసు జీవమును వ్రాయు నట్లు (ముద్రించునట్లు) దేవుని అనుమతించు విధానమవుతుంది (1 యోహాను 2:6; 2 కొరింథీ. 3:3) ఆయన నడచినట్లు మనము నడువకపోవుట ఆజ్ఞాతిక్రమము.

> *తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తననామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారేగాని, రక్తము వలనైనను శరీరేచ్ఛలవలనైనను మానుషేచ్ఛలవలనైనను పుట్టినవారు కారు. యోహాను 1:12, 13*

క్రైస్తవ "ఆత్మల" యొక్క నూతనజన్మ దేవునితో మనకు సహవాసమునను గ్రహించు కృప. మనము వ్యక్తిగతముగా మన తండ్రితో ఉండుటకు మరణములో నుండి నూతన జీవములోనికి దాటియున్నాము (1 యోహాను 3:14). మనము "ఆదామునందు క్రీస్తునందు" జీవించుచుండగనే ఈ సహవాసము వాస్తవమవుతుంది. యేసుక్రీస్తుతో, మన తండ్రియైన దేవునితో మరియు పరిశుద్ధాత్మునితో క్రైస్తవునికి ఉన్న సంబంధమును వివరించుటకు కొయినోనియా అను గ్రీకు మాట సహవాసముగా తర్జుమా చేయబడినది 1 యోహాను 1:3, 6. "పరిశుద్ధాత్మ సహవాసము మీకందరికిని తోడైయుండునుగాక" 2 కొరింథీ. 13:14. కొయినోనియా అనగా సమిష్టిగా పంచుకొనుట, సహవాసము అని అర్థము (చూడు 2 కొరింథీ. 1:3, 4; 1 యోహాను 4:16, 17). ఇది భక్తిపూర్వక భయము కలిగిన సహవాసము.

దేవునితో క్రైస్తవుల సహవాసము "ప్రస్తుతకాలములో వాస్తవము" అయిన సహవాసము. ఎందుకంటే, దేవుని పరిశుద్ధాత్మ మనకు అనుగ్రహింపబడియున్నాడు (1యోహాను 4:2-4; 5:14, 20). ఈ స్థాయి కలిగిన సహవాసము ఏదెను తోట దగ్గర నుండి ఉన్న దేవుని ప్రజలతో ఏ గుంపునకు కూడా అనుగ్రహింపబడియుండ లేదు. దైవత్వములోని ముగ్గురు వ్యక్తులతో సహవాసము, యేసు క్రైస్తవుల కొరకు ప్రాయశ్చిత్తార్థ బలి గావింపబడి, మన రాజుగా, ప్రధానయాజకునిగా తిరిగి పరలోకమునకు వెళ్ళిన తరువాత మాత్రమే సాధ్యమయినది (యోహాను 7:37-39; హెబ్రీ 4:14-16;1 యోహాను 2:1, 2). యేసు బలి క్రైస్తవుల గత పాపములను తీసివేయుట మాత్రమేగాక ఆ పాపాపరాధమును మన మనస్సాక్షులలో నుండి కూడా తీసివేస్తుంది (హెబ్రీ 9:8-14; 10:12). కాబట్టి, క్రైస్తవులు దేవునితో సహవాసమును ఆనందిస్తారు అయితే అది మనలో చెడు లేనప్పుడు మాత్రమే. పరిశుద్ధత నీతిలేని జీవము యేసు జీవము వంటిది కాదు (1 యోహాను 2:29; 3:4-6). నిత్యజీవములోవలె, ఆయనే జీవమైన (జోయే); యేసు బోధలు మరియు ప్రవర్తనయందు మాత్రమే జీవనియమము కనుగొనబడు తుంది (యోహాను 6:63, 68; 14:6). దైవత్వములోని ముగ్గురు వ్యక్తులతో ఏ విషయము దగ్గరైనా క్రైస్తవుల సహవాసము చెడిపోయినట్లయితే, మరణము వ్యక్తి "ఆత్మ" యొక్క వివరణ అవుతుంది..

> *ప్రియులారా , మన హృదయము మనయందు దోషారోపణ చేయనియెడల దేవుని యొదుట ధైర్యము గలవారమగుదుము. మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరుకును. ఆయన ఆజ్ఞయేదనగా-ఆయన కుమారుడైన యేసు క్రీస్తు నామమును నమ్ముకొని, ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకని నొకడు ప్రేమింపవలెననునదియే. ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచి యుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచి యున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము* 1 యోహాను 3:21-24

మనము జీవనియమమును అర్థము చేసికొనుట కొరకు దేవుని ఆజ్ఞలు చాలా ప్రాముఖ్యమైనవి. వాస్తవానికి మన రాజైన యేసు ఆజ్ఞలే దేవుని ఆజ్ఞలు (యోహాను 4:34). అన్ని సందర్భాలలో కాకపోయినా అనేక సందర్భాలలో, నూతననిబంధన యొక్క ధర్మ విధులను మన హృదయములలో, మనస్సులలో దేవుని చేత వ్రాయబడ నిచ్చుటకు, ఆ ఆజ్ఞలు క్రైస్తవుల అభ్యాసము కావలెను. ఉదాహరణకు యోహాను ఇలా వ్రాసియున్నాడు .

> *మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగి యున్నామని తెలిసికొందుము. ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు ,ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు. ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచియున్న వాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుకొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము.* 1 యోహాను 2:3-6

నీ పోరుగువానిని ప్రేమించమను ఆజ్ఞ పాత ఆజ్ఞ అయితే అదిప్పుడు దేవుని కుమారునియందలి జీవమును తీసికొని వచ్చినది (మత్తయి 22:37-40; 1 యోహాను 2:7, 8). క్రైస్తవుడు ఈ ఆజ్ఞను అంగీకరించి పాటించినప్పుడు, దేవుని ప్రేమ అతని,ఆమె హృదయములో, మనస్సులో వ్రాయబడుతుంది. వారి "ఆత్మల"యొక్క గుణము ప్రేమ (అగాపే). "తన సహోదరుని ప్రేమించువాడు వెలుగులో ఉన్నవాడు; అతని యందు అభ్యంతరకారణమేదియు లేదు" 1 యోహాను 2:10 అని యోహాను వ్రాసియున్నాడు. దేవుని ఆజ్ఞలు మోషే ధర్మశాస్త్రమునకు వేరుగా వేరొక వర్గమునకు చెందియున్నవి. మానవజాతిపై దేవుని ఆజ్ఞలను విధించు అధికారము యేసుక్రీస్తునకు యివ్వబడియున్నది. ఆయన భూమిపై జీవించియుండగా ఆయన వాటిపట్ల విధేయత నేర్చుకొనియున్నాడు. ఆయన దేవుని కుడి పార్శ్వమున తన ప్రస్తుత స్థానమును స్వీకరించిన తరువాత ఆయన ఈ ఆజ్ఞలను అపోస్తలులకు మరియు ఇతరులకు పరిశుద్ధాత్మ ద్వారా అందించటం కొనసాగించియున్నాడు. (యోహాను 16:12-15; 1 పేతురు 3:22). మనమాయన పత్రికలను చదువుచుండగా అపోస్తలుడైన యోహాను వాటినిప్పుడు క్రైస్తవులమైన మనకు అందిస్తున్నాడు. దేవుడు ఆజ్ఞాపించినట్లుగా యేసు నడిచియున్నాడు మరియు యేసు నడిచినట్లుగా క్రైస్తవులు నడువవలెను. (1 యోహాను 2:6). ఈ విధముగా, నిత్యజీవమువలె మనలో జీవమున్నదని మనమెరిగియుంటాము.

యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వము మరియు శీలమువలె మన ఆత్మలు ఎలా అభివృద్ధి చెందుతాయో జీవనియమము వివరిస్తుంది (రోమా 8:2, 29). యోహాను తన పత్రికల యొక్క గ్రహీతలు క్రొత్తనిబంధన యొక్క నియమములను పూర్తిగా అవగాహన చేసికొనియున్నారని అనుకొనియున్నాడు. మరే యితర వివరణ ఇవ్వకుండ అతడు "ఆజ్ఞాతిక్రమము పాపమని" సాధారణముగా చెప్పియున్నాడు. వారి శరీరములను గూర్చిన దేవుని ప్రకృతి ధర్మములను వారెరుగుదురు మరియు

వారి అంతరంగపురుషుని కొరకైన క్రొత్త నిబంధనందలి దేవుని జీవ నియమములను వారెరుగుదురు (2 కొరింథీ. 4:16). "జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను (వారిని) విడిపించెను" రోమా 8:2 అని వారికి తెలుసు.

మనము ప్రతిదినము దేవుని ప్రకృతి నియమములతో పనిజేస్తున్నాము గనుక ప్రజలు అర్థము చేసుకొనుటకు జీవనియమము సాధారణమైన నియమము. విత్తన ములు ఎలా మొలకెత్తుతాయో, మొక్కలు ఎలా పెరుగుతాయో వివరించు ప్రకృతి ధర్మమును తోటమాలులు, వ్యవసాయదారులు పూర్తిగా ఎరుగుతారు. మొక్కల నుండి చెట్లనుండి ఫలములు పొందవలెనంటే, ఈ చట్టమును వారనుసరింపవలెనని వారికి బాగుగా తెలియును. మన కుటుంబవైద్యుడు ప్రకృతి ధర్మమును ఎరిగి యుండాలని మనం కోరుకొంటాము. అది, "భయమును ఆశ్చర్యమును పుట్టించు" విధముగా దేవుడు మన శరీరములను రూపించినాడని వివరిస్తుంది (కీర్తన 139:14). మన వైద్యుడు తప్పు రోగ నిర్ధారణ చేసినట్లయితే, మన ఆత్మలు మన శరీరములను విడచిపెడతాయని మనకు తెలుసు (యాకోబు 2:26)

మూడున్నర సంవత్సరముల అపోస్తలత్వపు గమనములో యేసు పండ్రెండు మందిని తన శిష్యులుగా ఎన్నుకొనియున్నాడు (లూకా 6:12-15; యోహాను 6:70). ఆయన గమనము యొక్క విషయము దేవుని రాజ్యములో దేవుని కుమారుని యొక్క జీవము (లూకా 4:43; 6:35). అపోస్తలుడైన యోహాను వారిలో ఒకడు. ఇశ్రాయేలులో యేసుతో యోహాను ప్రయాణిస్తు ఉండగా, ఆ తరువాత పరిశుద్ధాత్మ ద్వారా నిత్యజీవమును గూర్చి యోహాను ఏమి నేర్చుకొని యున్నాడో దానిని గూర్చిన సాక్ష్యమే ఈ పత్రిక (లూకా 24:45; యోహాను 20:22; 1:1).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రశ్నకు ఒకే ప్రత్యేక జవాబుతో బైబిల్ ధ్యానమును ఎందుకు ప్రారంభింపవలెను? దేవుడు ప్రస్తుత లోకమును సృజింపకమునుపు మానవజాతిని గూర్చి దేవుని మనస్సునందు ఏమున్నది? నీ జవాబునకు మానవజాతి రూపింపబడుట ఎలా సంబంధించియున్నది? దేవుడు ఆదాము, హవ్వలకు ఇచ్చిన నిబంధనను వారు మీరినతరువాత మానవజాతి యొక్క సామర్థ్యముల నందు ఉన్న వ్యత్యాసములను అర్థము చేసికొనుట ఎందుకు ప్రాముఖ్య మైనది? ఈ పాఠము యొక్క అంశమును మనము వివేకముతో చర్చించగలుగుటకు ముందు పై ప్రశ్నల జవాబులను స్పష్టముగా అర్థము చేసికొనుట ఎందుకు ప్రాముఖ్యము?
2. దేవుని వాక్యమును మనము ధ్యానించుటలో కష్టతరముగా సమీపించుటఎందుకు అసాధ్యము?
3. దశాబ్దాల తరబడి పాశ్చాత్య వేదాంత పండితులను ప్రభావితం చేసినది ఎవరు లేక ఏమిటి? ఈ వ్యక్తుల యొక్క తత్వము, ఆదాము, హవ్వలు నిబంధన మీరు వారైన తరువాత మానవ జాతి పొందిన సామర్థ్యమునకు ఎలా సంబంధించి యున్న ది? గ్రీకు తత్వవేత్తల ఉద్దేశమునకు ఆదాము పతనము సంబంధించుట వలన, పరిపక్వత చెందిన ప్రజలందరు ఈ సామర్థ్య ములను ఎలా పొంది యున్నారు?
4. క్రీస్తు విరోధి బోధలయొక్క ఒక ఆధారము ఏమిటి? వారు ఈ ఆధారమును సత్యముపై నిర్మించినారా లేక తత్వముపై(వేదాంతము) నిర్మించినారా? సత్యము పై కానట్లయితే మతము లన్ని ఎలా రూపింపబడినవి? సత్యము అను మాటను ఉపయోగించుటకొరకు యోహాను చెప్పుకొనిన దానికి వాగ్దానమేమిటి?
5. దేవుని రాజ్యములో వారి పాత్ర కొరకు వెదకుచున్న ప్రజలకొరకు "ప్రాయశ్చిత్తార్థ బలి" సిద్ధ పరచుటకొరకు మాత్రమే కాక, యేసు ఎందుకు ఈ భూమిమీదకు వచ్చియున్నాడు? నీ జవాబునుండి ప్రజలు తమ్మునుతాము ఎందుకు దూరపరచుకొంటున్నారు? ఈ రెండు ప్రశ్నలకు "స్వతంత్రుడు, దాసుడు" అను పదద్వయము ఎలా సంబంధించియున్నది?
6. ఆదాము, హవ్వలు నిబంధనను మీర నిర్ణయించుకొనకమునుపు ఏదెను తోటలో దేవుడు వారితో ఆనందించిన సహవాసమును, ఈ అంత్యకాలములో తన పిల్లల పట్ల ఎలా పున రుద్ధరిస్తాడు? ఈ అంతర్గతమైన సహవాసమును పునరుద్ధ రించిన తరువాత, సృష్టినందలి దేవుని ఉద్దేశ్యమునకు సంబంధించి ఏది సాధ్యమైనది? "క్రీస్తునందు" అతను మరియు విశ్వాసులైన క్రైస్తవులు ఇప్పుడానం దించుచున్న సహవాసమును చిత్రించుటకు యోహాను వాడిన కొన్నిమాటల జాబితాను వ్రాయుము.
7. క్రొత్తనిబంధనందలి జీవనియమమును అర్థము చేసుకొనుట క్రైస్తవులకు ఎందుకు తేలికవుతుంది?